ప్రజాశక్తి

గురువారం 11 జులై 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



ఒంగోలులో కలెక్టరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

డిమాండ్స్ డే సందర్భంగా

సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు పలు సమస్యల పరిష్కారం కోసం బుధవారం ప్రకాశం, బాపట్ల జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు జయప్రదంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ప్రైవేటీకరణ, జాతీయ నగదు బదిలీకరణ పథకం వెంటనే ఆపాలని, స్కీం వర్కర్లకు ఇతర పథకాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, బిల్లింగ్ వర్కర్స్, ఆటో వర్కర్స్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.



చీరాలలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

- సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కలిసికట్టుగా చర్యలు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, పక్కనే మంత్రి సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అందరూ కలిసికట్టుగా పనిచేస్తే బాపట్ల జిల్లా అభివృద్ధి సాధ్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. తొలుత అధికారుల నుంచి ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం లభించింది. అధికారులంతా ప్రజా ప్రతినిధులకు పరిచయం చేసుకున్నారు. అనంతరం జల వనరులు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, జల వనరుల శాఖ, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పనితీరుపై సమీక్ష జరిగింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పరిపాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు. అత్యవసరమైన పనులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చూడాలని, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలన్నారు. తాగునీటి కొరత ఉన్నందున పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి తాగునీరు విడుదలైతే నీటి చౌర్యం జరగకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 90 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే గుండ్లకమ్మ నదిపై మల్లవరం డ్యాం గేట్లు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. డ్యాంలో మత్స్య సంపదపై ఆధారపడి వేట సాగిస్తున్న రెండువేల మంది వీధిన పడ్డారని చెప్పారు. వర్షాలకు వరద నీరు వచ్చేలోగా గేట్లు ఏర్పాటు చేసి గుండ్లకమ్మకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. నిర్వీర్యం అవుతున్న వ్యవస్థలను జీవంతో నింపడానికి యంత్రాంగం కలిసి పనిచేయాలని మంత్రి రవికుమార్ చెప్పారు. ఇసుక సమస్య లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ విధానం పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, దర్శి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కింద జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు అరికట్టాలని కోరారు.

జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించాలి..
రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

బాపట్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించేలా జిల్లా ▶ 7లో

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే..

ప్రత్యేక హోదా రావాల్సిందే..

రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాల్సిందేనని రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. విభజన చట్టంలో చెప్పిన విధంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్రాన్ని కోరాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో టిడిపి కూటమి భాగస్వామిగా ఉన్నందున ప్రత్యేక హోదా కోసం పోరాడాలని సూచించారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇతర విభజన హామీలను కేంద్రం ద్వారా సాధించుకోవాలని చెప్పారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఏపికి రావాల్సిన దాని గురించి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాట్లాడుకోవడం మంచి పరిణామమేనని చెప్పారు. ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానం మంచిదేనని చెప్పారు. అయితే దీని గురించి వైసిపి మీద విమర్శలు చేయడం సరైందని కాదన్నారు. టిడిఆర్ బాండ్ల విషయంలో అవినీతి జరిగి ఉంటే విచారణ జరిపించుకోవచ్చని చెప్పారు. ఎమ్మెల్యే పదవికి జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేస్తారని, ఎంపీగా పోటీ చేస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. అలాంటి అవసరం ఏంటని ఆయన ప్రశ్నించారు.

సూర్యలంక బీచ్‌కు వెళ్లొచ్చు..

- పర్యాటకులకు అనుమతించిన పోలీసు అధికారులు



సూర్యలంక బీచ్‌లో ఉన్న పర్యాటకులు

ప్రజాశక్తి-బాపట్ల

వాతావరణ శాఖ సలహా మేరకు బాపట్ల సూర్యలంక బీచ్‌కు బుధవారం నుండి పర్యాటకులను అనుమతిస్తున్నట్లు బాపట్ల సర్కిల్ సిఐ శ్రీహరి తెలిపారు. మద్యం సేవించి సముద్ర స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారినపడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. సముద్రపు అలల్లో లోతుకు వెళ్లకుండా అక్కడ పోలీసు సూచన సలహాలను పాటించి సూర్యలంక విహారయాత్రను ఆనందోత్సాహాలతో గడుపుకోవాలన్నారు.

భద్రతాచర్యలు చేపట్టాలి..

బాపట్ల సూర్యలంక బీచ్‌లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూర్యలంకకు విచ్చేసి పర్యాటకులు కోరుతున్నారు. సముద్రస్నానాలు చేస్తూ ప్రమాదాల బారిన పడితే రక్షించిన తర్వాత వారికి ప్రథమ చికిత్స కోసం బీచ్ వద్ద ఒక ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలంటున్నారు. శని, ఆదివారాలు సెలవు రోజుల్లో అధికంగా పర్యాటకులు బీచ్‌కు విచ్చేసే రోజుల్లో రద్దీ అత్యవసర పరిస్థితుల్లో పర్యాటకులు ప్రమాదానికి లోనైతే తక్షణ వైద్య సహాయం కోసం 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. వేలాదిమంది పర్యాటకులు విచ్చేసి సూర్యలంక బీచ్‌లో సముద్ర స్నానాలు ఆచరించాక ప్రధానంగా మహిళలు దుస్తులు మార్చుకునేందుకు సౌకర్యం లేదు. ప్రభుత్వమే ఈ సౌకర్యాన్ని కల్పించాలని కల్పించాలని కోరుతున్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు శాశ్వతంగా గదులు నిర్మించాలి. కార్తీక మాసంలో తాత్కాలికంగా మహిళలు దుస్తులు మార్చుకునే తాత్కాలిక గదులు ఏర్పాటు చేసి ఆ నెల రోజులు గడిచిపోయాక తిరిగి వాటిని తొలగిస్తున్నారు. గత ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రి సూర్యలంక పర్యటనకు విచ్చేసిన సమయంలో మంత్రి దష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేదు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూర్యలంక బీచ్ లో సమస్యలపై స్పందించి అక్కడ పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి..

- మెనూ చార్ట్‌ను డిస్‌ప్లే చేయాలి
- ఉపాధ్యాయులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం
- పివిఆర్ గర్ల్స్ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీ



భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆమె ఒంగోలు నగరంలోని పివిఆర్ నగర పాలక బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం తింటున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా.? అని విద్యార్థులను ఆరా తీశారు. స్వయంగా కలెక్టర్ కూడా భోజనం తిని దాని నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించడానికి ప్రభు త్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీల రికార్డులను ఆమె పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ చార్టును పబ్లిక్‌గా డిస్‌ప్లే చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే సహించబోనని ప్రధాన ఉపాధ్యాయురాలికి స్పష్టం చేశారు. ఈ పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతుల నిర్మాణాలను, స్టోర్ రూమ్‌ను, ఇతర వసతులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాల్గొన్నారు.

డిఎల్‌పిఒ విచారణ



ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు కార్యదర్శి పనితీరుపై ఆ గ్రామపంచాయతీ సర్పంచి దేవరకొండ జయమ్మ జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా డిపిఒ ఆదేశాల మేరకు డిఎల్‌పిఒ పద్మావతి బధవారం విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి పనితీరుపై సర్పంచి, కార్యదర్శి సమన్వయం లోపాలపై విచారణ చేపట్టారు. సర్పంచి, కార్యదర్శి తమ వాదనలు వినిపించారు అనంతరం గత 8 నెలల క్రితం అప్పటి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా శ్రీరామ్మూర్తి అవినీతికి పాల్పడ్డారని సర్పంచి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో డిఎల్‌పిఒ పద్మావతి విచారణ చేపట్టి రూ. 42లక్షల మేర అవినీతి జరిగినట్లు డిపిఒకు నివేదిక అందజేశారు. బాధ్యులపై చర్యలు తీసుకొని రికవరీ చేయకుండా మళ్లీ విచారణ ఏమిటని ప్రజలు చర్చించుకున్నారు.

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికులు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి గేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. గేట్ మీటింగ్‌కు అధ్యక్షతన వహించిన దివాకర్ మాట్లాడుతూ డ్యూటీ చార్టు వేసే విషయంలో అధికారులు తీవ్ర అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. లీవ్ పొజిషన్ కల్పించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని డిపోలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ ఓబులేష్, రీజినల్ నాయకులు కొండల రావు, ట్రాఫిక్ అండ్ గ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఆర్‌టిసి కార్మికులు

అధిక దిగుబడులు సాధించాలి

ప్రజాశక్తి- టంగుటూరు

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని భూసార పరీక్షా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. సుచరిత తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగంపై మండల పరిధిలోని జమ్ములపాలెం రైతు సేవా కేంద్రం బుధవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎఒలు వి.వెంకట శేషమ్మ, ఎ. శైలజారాణి, స్థానిక ఎఒ జి.స్వర్ణలత, విఎఎ ప్రావీణ్య, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుచరిత

హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి కనిగిరి

హాస్టళ్లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి సిహెచ్.వినోద్,ఉపాధ్యక్షుడు పాండు రంగారావు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర కోరారు. హాస్టళ్ల సర్వేలో భాగంగాకనిగిరి పట్టణంలోని పలు హాస్టళ్లను బుధవారం సందర్శించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి-2 బాలుర హాస్టల్ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. బోర చెడిపోవడంతో నీటి సమస్య ఉందన్నారు. మరుగుదొడ్లు మరమ్మతులకు గురైనట్లు తెలిపారు. గదులకు కిటికీలు లేవని తెలిపారు. తలుపులు విరిగిపోయి అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిపారు. హాస్టల్‌లో చేరిన విద్యార్థులు వసతులు లేని కారణంగా వెనుతిరిగి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఎస్‌టి గురుకుల పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ఐదు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. కరెంటు తీగలు ఊడిపోవడం లైట్లు సక్రమంగా వెలగడం లేదన్నారు. హాస్టల్ పరిసరాలు శుభ్రంగా లేవన్నారు. ఉడికి ఉడకని భోజనం పెడుతున్నారని, అది తింటే విద్యార్థులు కడుపునొప్పి భారీపడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.



వసతి గృహంలో పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జడ్‌పి హైస్కూల్ సందర్శన

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం జడ్‌పి హైస్కూల్‌ను రాష్ట్ర ఒకేషనల్ కో ఆర్డినేటర్ బి. భారతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని స్టూడెంట్ కిట్ స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. ప్రత్యేకంగా ఒకేషనల్ స్టాఫ్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి వారికి సూచనలు సలహాలు చేశారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. స్టూడెంట్స్ కిట్ అందాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రూమును పరిశీలించారు. 9,10 తరగతి విద్యార్థులకు సీబీఎస్ ఈ సిలబస్‌లో ఎగ్జామ్స్ కు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన కల్పించారు. అనంతరం ఈతముక్కల పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 టి. పద్మావతి, కేజీబీవీ ఎస్ఒ. అరుణ, ఈతముక్కల కొత్తపట్నం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఒకేషనల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోని ఒంగోలు రోడ్డులో నూతనంగా నిర్మించిన మాకినేని అమర సింహాకు చెందిన భారత్ పెట్రోల్ బంక్‌ను మాగుంట రాఘవ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి మెగా మొబైల్స్ షాపు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మాకినేని అమరసింహా, పుట్ట నారాయణస్వామి, మాజీ సర్పంచి కాటూరి నారాయణ బాబు, ఉలవా గోపి, పోపూరి నరేష్ బాబు, దెందులూరి వెంకట రావు, రాయపాటి అశోక్, గొల్లపూడి వీరనారాయణ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు పనులు పరిశీలన

ప్రజాశక్తి- టంగుటూరు

ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలని డ్వామా పీడీ అర్జునరావు తెలిపారు. జరుగుమల్లి మండలం చింతలపాలెంలో చేపట్టిన అమృత సరోవర్ ట్యాంక్ అభివృద్ధి పనులను కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు దేవదత్తు సేతుపతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అర్జునరావు, ఏపీడీ వెంకట స్వామి, ఎంపిడిఒ కె.జలజాక్షి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్ ఎపిఒ నాగరాజు, సర్పంచి హరిబాబు, ఎంపిటిసి మల్లీశ్వరి, కార్యదర్శి కిషోర్ బాబు పాల్గొన్నారు.

మంత్రి స్వామికి సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అమరావతిలో మర్రిపూడి మండల టిడిపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు గురిజాల బాబూరావు, మండల పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు గురిజాల నాగయ్య, కాశయ్య, శ్రీను ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య కార్మికులకు (క్లాప్ మిత్ర లకు) 13 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒ, ఇఒఆర్‌డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ మురికి కూపాలలో పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు 13 నెలలుగా జీతాలు ఇవ్వక పోతే వారు ఎలా జీవిస్తారని ఆయన ప్రశ్నించారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అలూరి ఇస్మాయిల్ , చవలం గంగయ్య, కార్మికులు రాచపూడి ఎజ్ఞర్, గుంటు బాలగురవయ్య, ఎస్తేరమ్మ, గుంటూరి వెంకటయ్య, రాపూరి జాన్, ఆనందరావు, పారి ఇసాక్, యరగుంట్ల దావీద్ పాల్గొన్నారు.

ఎబిఎం ఆస్తులు కాపాడాలని వినతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ఎబిఎం హైస్కూల్‌కు సంబంధించిన కోట్లాది రూపాయల విలువ భూమి ఆక్రమణకు గురైందని, ఆ క్రమణలు తొలగించాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవానందం కోరారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సరియా ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉప కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవానందం మాట్లాడుతూ అన్యాక్రాంతమైన ఎబిఎం ఆస్తులను తిరిగి మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌కు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. హైకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని పదేపదే అధికారులను విన్నవిస్తున్న వారు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం ఉప కలెక్టర్ రాహుల్ మీనా జోక్యం చేసుకొని హైకోర్టు ఉత్తర్వుల అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి చిన్న కాశయ్య, జడ్డా పీటర్, పులికూరి ఆండ్రూస్, పి సామ్యూల్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

'బడికి పోదాంరా ర్యాలీ '

ప్రజాశక్తి -కనిగిరి

బడి ఈడు పిల్లలు పాఠశాలలోనే ఉండాలని, పెద్దలు పనికి పిల్లలు బడికి వెళ్లాలని, ఆడపిల్లల చదువు అవనికి వెలుగు అని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంఇఒ యువి.నారాయణ రెడ్డి తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనీలో విద్యా శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో 'బడికి పోదాం రా' గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మనిషి విజ్ఞానాన్ని పెంచుతుందని తెలిపారు.6నుంచి 14 ఏళ్ల లోపు వయసు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. ప్రతి కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జివిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి. నవ కుమార్,మోప్మా ఆర్‌పిలు లీలావతి పాల్గొన్నారు.

విధులకు హాజరుకాని ఉద్యోగులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయం అంటేనే ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. సెలవులో వెళ్లిన అధికారి సెలవు కూడా రద్దు చేయడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు ఎప్పుడు విచారణకు వస్తారో అర్థం కాని పరిస్థితి ఉంది. దీంతో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు టెన్షన్‌కు గురవుతున్నారు. జూనియర్ అసిస్టెంట్ గదికి తాళం మీద తాళం వేయడం జిల్లాలో చర్చకు తావిచ్చింది. బుధవారం పంచాయతీ కార్యాలయంలోని మూడు గదులకు తాళాలు దర్శనమిచ్చాయి. జూనియర్ అసిస్టెంట్ గదికి రెండు తాళాలు. పంచాయతీ కార్యదర్శి గదికి, సర్పంచి, కంప్యూటర్ ఆపరేటర్ ఉండే గదికి కూడా తాళాలు వేసి ఉండటంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు నిరాశతో వెనుదిరిగారు. జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం విచారణ చేపట్టారు. గురువారం జూనియర్ అసిస్టెంట్ గదిని తాళాలు పగలగొట్టి సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పి వెళ్లారు.

రసాభాసగా మండల సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం రసభాసగా సాగింది. అధికారులు మాట్లాడేటప్పుడు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులను నిలదీశారు. హౌసింగ్ డిఇ సురేష్‌బాబు మాట్లాడుతుండగా గంజివారిపల్లి సర్పంచి దుగ్గెంపూడి సుబ్బారెడ్డి ప్రశించారు. గిరిజనులకు మంజూరైన పక్కా గృహాల లబ్దిదారుల ఖాతాలను హోల్డ్‌లో పెట్టడంలో గల ఆంతర్యమేమిటన్నారు. వెంటనే హోల్డింగ్ తీయించి గిరిజనులు పక్కా గృహాలు నిర్మించుకొనేలా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఐటిడిఎ ఎపిఒ కె.నాగేశ్వరావు మాట్లాడుతుండగా మిగతా మండలాల్లో ఐటిడిఎ ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణం జరిగిందని, మట్టి రోడ్లు నిర్మించారని, యర్రగొండపాలెం మండలంలో ఎన్ని రోడ్లు మంజూరు అయ్యాయని వైస్ ఎంపిపి మండల ఆదిశేషు ప్రశ్నించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీకాంత్ మాట్లాడుతుండగా మొగుళ్ళపల్లి సర్పంచి కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, మిల్లంపల్లి సర్పంచి ఏకుల జయమ్మలు నిలదీశారు. సర్పంచి తీర్మానం లేకుండానే టిడిపి వారిచేత ట్యాంకర్ల ద్వారా ఎలా తోలిస్తున్నారని ప్రశ్నించారు. దీంతో అయిదు నిమిషాల పాటు సమావేశంలో గందరగోళం ఏర్పడింది. ఈ సమావేశంలో వెంకటాద్రిపాలెం వైద్యాధికారి డాక్టర్ వి.కోటనాయక్, ఎపిఒ శైలజా, విద్యుత్ ఎఇ అల్లూరయ్య, ఇన్‌ఛార్జి ఎఒ జవహర్‌లాల్‌నాయక్, తహశీల్దారు సోమ్లానాయక్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపిపి భర్త మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల వైస్ ఎంపిపి పర్సూరి సురేఖ భర్త పర్సూరి సీతారామయ్య(53) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. విషయం గురించి తెలుసుకున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సీతారామయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, సర్పంచి చిత్తూరి హారిక, ఉపసర్పంచి రసూల్, వైసిపి నాయకులు లాలూనాయక్, గురువారెడ్డి, తిరుపతయ్య, సుబ్బారావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని గిరిజన మినీ గురుకులం బాలికల పాఠశాలలో డెటాల్ బనేగా సంస్థ ఇండియా, గ్రామాలయ సార్డ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 200 మంది బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యచికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అనిల్‌కుమార్, ఎంఇఒ పి.ఆంజనేయులు, ఎన్‌పిఎం కుమారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీ, బాలప్రకాశం ఎపిఎం మందా మరియబాబు, పాఠశాల ప్రిన్సిపల్ వి.బయన్న, బాలప్రకాశం సిబ్బంది గురవయ్య, చిన్నబాబు పాల్గొన్నారు.

14న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మార్కాపురంలోని శ్రీరెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో 'పర్యావరణం పై మెరిసే రంగులు, ప్లాస్టిక్ ప్రభావం' అనే అంశంపై ఈనెల 14న వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు ఏనుగుల రవికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వేతన బకాయిలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి- మద్దిపాడు

పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమగ్ర శిక్ష జిల్లా నాయకుడు వినయ్ కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించాల్సి కోరుతూ ఎంఇఒ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వేతనాలు అందక ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే మే, జూన్ నెలకు సంబంధించి వేతనాలు ఇవ్వాలన్నారు. సమ్మె అగ్రిమెంట్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ కల్యాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, శ్రీదేవి పాల్గొన్నారు.

హక్కులు హరించే లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలి

డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా


ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - సంతమాగులూరు

కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య కోరారు. కార్పొరేట్ కంపెనీల సేవలో కేంద్ర ప్రభుత్వం చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, వెలుగు మెప్మా, ఉపాధి హామీ, ఆయుష్, సేంద్రియ వ్యవసాయం, 108, 104 తదితర పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. పెన్షన్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు రాఘవరావుకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, ఎస్తేరురాణి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఆదెమ్మ పాల్గొన్నారు.

బాపట్ల : కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దారుకు కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. 44రకాల లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని అన్నారు. కార్మికుల సమస్యలపై జులై 10న కార్మికుల కోర్కెల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుచ్చిరాజు, బ్రహ్మం, రాజేంద్ర, ఐద్వా జిల్లా కన్వీనర్ టి సుభాషిని, సిఐటియు నాయకులు కె శరత్, అంగన్‌వాడి యూనియన్ నాయకులు టి సీతమహాలక్ష్మి, హేమమాలిని, డి పద్మావతి, మాధవి పాల్గొన్నారు.

రేపల్లె : కార్మిక హక్కులు హరిస్తే పోరాటం తప్పదని, కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్న నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ బిల్లులను అమలు చేయటానికి ఉత్తర్వులు జారీ చేసేందుకు సిద్ధం కావడం కార్మికులకు ద్రోహం చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ వీరలక్ష్మి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి ప్రభాకరరావు, రైస్ మిల్లు ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాకా సుబ్బారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జె ధర్మరాజు, కె ఆశీర్వాదం, వై కిషోర్, కె రమేష్, బి అగస్టిన్ పాల్గొన్నారు.

కొల్లూరు : దేశ వ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ, మధ్యాహ్నం భోజనం కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని బుధవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు నిరంజన్ బాబుకు తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నీరజ, సౌభాగ్యం, పంచాయతీ వర్కర్స్ ఆదిలక్ష్మి, సుజాత, సురేష్, ఆశా వర్కర్స్ జ్యోతి, రంగమ్మ ,ధనమని తదితరులు పాల్గొన్నారు.


బాపట్లలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్

మేదరమెట్ల : కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్‌వాడీ, స్కీం వర్కర్లపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలని సిఐటియు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు మెహతాజ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పవన్ కుమారి, జిఎస్ఎల్ కుమారి, పద్మ, మాధవి, ఇందిరా పాల్గొన్నారు.

అద్దంకి : సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి తిరుపతిరెడ్డి, తంగిరాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే సందర్భంగా అంగనవాడి, స్కీం వర్కర్స్, వెలుగు, మెప్మా, ఉపాధి హామీ తదితర కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 47రకాల లేబర్ చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చిందని అన్నారు. కార్యక్రమంలో డివిఎస్ సుబ్బారావు, పొనక రామాంజనేయులు, అంగన్‌వాడి నాయకురాలు జి శారద, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


కారంచేడులో వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

కారంచేడు : దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక తహశీల్దారు వద్ద ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, వివిధ ప్రభుత్వ పథకాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, కంటెరిజెంటు, పార్ట్ టైం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటి తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య, అంగనవాడి నాయకులు మరియమ్మ, రాధా, క్రీస్తు రాజ్యం, ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, బాజీ, రాజేష్, ఆశ కార్యకర్త శాంత కుమారి పాల్గొన్నారు.

వేటపాలెం : కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు డిమాండ్ చేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో నూతనంగా అధికారానికి వచ్చిన ప్రభుత్వం వివిధ రకాల కార్మికులను, చిరుద్యోగులను బలవంతంగా తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించే ప్రక్రియను విరమించుకోవాలని కోరారు. కార్మికులకు ప్రతినెల 1వ తేదినే జీతాలు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఇండ్ల బ్రహ్మయ్య, పంచాయితీ



రేపల్లెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

యూనియన్ నాయకులు సురేష్, ఆంజనేయులు, అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకులు ఎ బ్యూలాకుమారి, పి ప్రమీల, జె భులక్ష్మి, పద్మా, చిరంజీవి, మేరీ పాల్గొన్నారు.

నగరం : కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్స్ రద్దుచేయాలని కోరారు. తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లు అమలు జరపితే నేడు కార్మికులు బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని అన్నారు. పనిగంటలు పెంచడం, హక్కులు హరిస్తారని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ మండలం నాయకులు ఎన్ కృష్ణకుమారి, కె రత్నకుమారి, డి జ్యోతి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండలం అధ్యక్షులు ఎం చంద్రం, నాయకులు కొప్పుల గోపి, కె రమేష్ పాల్గొన్నారు

చెరుకుపల్లి : కార్మికులకు హాని చేసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మల్లీశ్వరి, సంతోష కుమారి, మంగాదేవి, చైతన్య, కుమారి, సిఐటియు నాయకులు కె రమేష్ పాల్గొన్నారు.


పంగులూరు తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

పంగులూరు : కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. స్థానిక తహశీల్దారు కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మికుల కోర్కెల దినం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారుకు తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు అమలు చేయాలని కోరారు. పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని, నూతన పెన్షన్ స్కీం రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తల్లపనేని రామారావు, మండల నాయకులు పూసపాటి సుబ్బరాజు, సరికొండ రామచంద్రరాజు, సంపెంగుల వెంకట్రావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : దేశ వ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం


అద్దంకి తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా

తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని తహశీల్దారు కార్యాలయంలో ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. ధర్నాకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ శివశంకర్ మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలు గత ప్రభుత్వ కాలంలో 42రోజులు సమ్మె సంధర్భంగా అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నగంజాం : కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు నాయకులు జి ప్రతాప్ కుమార్ అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, ఎలమంద, మహేష్, వెంగలయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారుకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం బుధవారం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టి విధానాలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎనికపాటి రాంబాబు, టోల్ గేట్ యూనియన్ నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, ఇమ్మానియేలు, ప్రశాంత్, పల్లెపోగు బాబు, ఇర్మియా పాల్గొన్నారు.

భట్టిప్రోలు : కార్మిక హక్కులు కాలరాసే జీఓలను ఉపసంహరించుకొని కార్మికుల కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, తదితర డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో కోర్కెల దినోత్సవం సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, పారిశుద్ధ్య కార్మికులతో పాటు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు తహశీల్దారు ఐ మునిలక్ష్మికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బి రమాదేవి, ఎం సత్యనారాయణ, పి మనోజ్, జి నాగరాజు పాల్గొన్నారు.

వేమూరు : కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు బి ఆగస్టిన్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ బద్రత కల్పించాలని కోరారు. కార్మిక హక్కులను కాపాడే చట్టాలను కొనసాగించాలని కోరారు.

చుండూరు : తహశీల్దారు కార్యాలయం వద్ద ఎర్రజెండాలతో కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు టి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

పర్చూరు : కార్మికులకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని సీఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సీఐటియు నాయకులు బుధవారం స్థానిక తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటియు నాయకులు మత్తె డేవిడ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కొల్లూరు తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు



వేటపాలెంలో ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎన్ బాబురావు


నిజాంపట్నంలో ధర్నా చేస్తున్న కార్మికులు


మార్టూరు తహశీల్దారు కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా

కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మార్కాపురం

కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా నాయకులు డి. సోమయ్య డిమాండ్‌. కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని తరగతుల కార్మికులపై రాజకీయ వేధింపులు ప్రారంభమ య్యాయన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్‌ కలెక్టర్‌ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో విఏఎలు, అంగన్‌వాడీలు, శాంత కుమారి, అరుణ ,జ్యోతి, శైలజ, లలిత, సరళ, కాశింబి, పార్వతి, సిఐటియు మార్కాపురం మండల నాయకులు వెలుగొండయ్య, కెవిపిఎస్‌ నాయకులు జనమాల నాగయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా, విఒఎ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్‌, అవుట్‌ సోర్సింగ్‌, పార్ట్‌ టైం, గెస్ట్‌ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కె.మేరీ, షేక్‌ కాశీశ్వరి, సావిత్రి, మల్లమ్మ, రామసుబ్బులు, రాజ్యం పాల్గొన్నారు.

సిఎస్‌.పురం : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు నాగుల మీరాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రఫియా, అనురాధ, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము కోరాడు. కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా తహశీల్దారు భవానిశంకర్‌కు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : కార్మికుల డిమాండ్స్‌ చేడ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్‌ ప్రాజెక్టు కార్యదర్శి జి.అరుణకుమారి, నాగరాజుకుమారి, ఏ.బాలరవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, వై.సుబ్బమ్మ, ఎస్‌కె.ముంతాజ్‌, వెంకటలక్ష్మి, వెంకటరత్నం, నాగేంద్ర, మల్లీశ్వరి, మరియమ్మ, సత్తిబాయి, అలివేలు, బాలాకుమారి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, నాయకులు సత్యనారాయణ, అంగన్‌వాడీ యూనియన్‌ నాయకులు మల్లేశ్వరి, పద్మ, రూత్‌ మేరి, సుభాషిని, ఆటో యూనియన్‌ నాయకులు రామాంజి, మౌలాలి, శ్రీనునాయక్‌ పాల్గొన్నారు.

టంగుటూరు : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు జక్కంపూడి శ్రీనాధ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము , మండల అధ్యక్షుడు పి.శీను, కాశీ, తిరుమల చెన్నయ్య పాల్గొన్నారు.



కనిగిరిలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

జరుగుమల్లి : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు లేబర్‌ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు శేషమ్మ, సుభాషిణి పాల్గొన్నారు

కొండపి : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కిరణ్‌కుమార్‌కు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జి.వందనం, అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ జాన్‌ ఇర్విన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పీసీ. కేశవరావు మాట్లాడుతూ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌కె. బషీరా, శాంత కుమారి, పీరావాలి, నరేంద్ర, రజిని, రమాదేవి ,సుకన్య , అచ్చమ్మ, పద్మ, ప్రసాద్‌, లక్ష్మయ్య, ఆనంద్‌, చెన్నకేశవులు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : కార్మికుల డిమాండ్స్‌డే సందర్భంగా మండల తహశీలారు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌ వాడీలు గర్భిణులు,బాలింతలకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తహశీల్దారు ఎ. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బసవపున్నయ్య, రామారావు, అంగన్‌వాడీ యూనియన్‌ నాయకులు కల్యాణి, రజనీ, రమణ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్‌ నాయకుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : కార్మికుల డిమాండ్స్‌డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇతరుల మద్దతుతో అధికారంలోకి వచ్చినా,తన పాత విధానాలనే కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, ఓబులేషు, ఏడుకొండలు,ఎన్‌శ్రీను,పి పద్మ, యోహాన్‌, కనకరాజు, శంకర్‌,మాధవి .శారద,విజయ పాల్గొన్నారు. అదేవిధంగా అంగనవాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో తహశీల్దారు రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌ యూనియన్‌ మండల అధ్యక్ష కార్యదర్శులు విజయ, మాధవి, శారద, నాగరత్నం, సుభద్ర,వీరమ్మ పాల్గొన్నారు.

మద్దిపాడు : కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. డిమాండ్స్‌ డే కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తాశీల్దారు, సిడిపిఒకు వినత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ లేబర్‌ కోడ్స్‌ ను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణ పథకాన్ని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాసిం, ఉబ్బా ఆదిలక్ష్మి, బి.శ్రీను, ఆటో యూనియన్‌ మండల కార్యదర్శి హుస్సేన్‌, చిన్న, వెంకటరామిరెడ్డి, కనపర్తి సుబ్బారావు, యు. వెంకటేశ్వర్లు ఆశా వర్కర్లు నిర్మల, వసంత, అంగన్‌వాడీ వర్కర్స్‌ యూనియన్‌ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఎన్‌.ధనలక్ష్మి, అధ్యక్షురాలు జయప్రద, ఆదిలక్ష్మి, మంజుల, కోమలి, ఇందిరా, మల్లేశ్వరి జ్యోతి, అన్నామణి, రామంజమ్మ తదితరులు పాల్గొన్నారు

వెలిగండ్ల : కార్మికుల డిమాండ్స్‌ డే సందర్భంగా బ్లాక్‌ ప్రాజెక్ట్‌ కో ఆర్డినేటర్‌ సామ్యూల్‌ కు వినతి పత్రం అందజేశారు. అందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ నాయకురాలు ముక్కు వెంకట శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.

కురిచేడు : కార్మికుల డిమాండ్స్‌ డేలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవాధ్యక్షుడు సందు వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ యూనియన్‌ నాయకురాలు షేక్‌ ఫాతిమా, యు. కొండమ్మ, సువర్ణలత, రంగమ్మ, పార్వతి, వాణి, ఖాదర్‌బి, ప్రభావతి, గౌసియా, అంజలి, కె.అశోక్‌ కుమార్‌, లక్ష్మయ్య నాసరయ్య, ఏసమ్మ, ఎల్‌.జార్జి, గండి శ్రీను, వెంకట రత్తమ్మ, ఖాశింబి పాల్గొన్నారు.


గిద్దలూరు రూరల్‌ : ఆల్‌ ఇండియా డిమాండ్స్‌ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలోనిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌ సిద్దార్థకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పద్మ, నర్సింహులు, మున్సిపల్‌ కార్మిక సంఘం నాయకులు నాగయ్య, మురళి స్కూల్‌ శానిటేషన్‌ వర్కర్స్‌ యూనియన్‌ నాయకురాలు సమీరా, ముఠా కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాసులు ,స్వచ్ఛభారత్‌ కార్మిక సంఘం నాయకుడు ఆనందరావు ,ఆశా వర్కర్స్‌ యూనియన్‌ నాయకురాలు విశ్రాంతమ్మ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : జాతీయ కార్మిక డిమాండ్స్‌ డే సందర్భంగా అంగన్‌వాడీ, ఆశా, విఆర్‌ఎ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన పత్రాన్ని తహశీల్దారు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్‌ యూనియన్‌ నాయకురాలు ఊస్తెల లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, స్వప్న, రూబీ, కోటేశ్వరి,రాధా, నరసమ్మ, రత్న, ఆశా వర్కర్స్‌ యూనియన్‌ నాయకులు దేవమ్మ, ఎలిజబెత్‌ రాణి, విఆర్‌ఎ సంఘం నాయకులు ఏసు, పిచ్చయ్య, గురవయ్య, మౌలాలి, కెవిపిఎస్‌ నాయకుడు కత్తి ఏబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురునాథం, రాములు పాల్గొన్నారు.

దర్శి : కార్మికుల డిమాండ్‌ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎంఇఒ కాకర్ల రఘురామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్‌ మండల అధ్యక్షురాలు బి.రత్నకుమారి, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, రమణమ్మ, అంజమ్మ, లక్ష్మీదేవి, కోటమ్మ ,సుబ్బరత్నం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు


చీమకుర్తిలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు


మద్దిపాడులో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

మంత్రిని కలిసిన నలగాటి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడును యర్రగొండపాలెంకు చెందిన తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి నలగాటి చిన్నమల్లికార్జుననాయుడు బుధవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నమల్లికార్జున నాయుడు మాట్లాడుతూ యర్రగొండ పాలెం నియోజకవర్గ రైతులు మెట్ట పంటలను సాగు చేస్తున్నట్లు మంత్రికి వివరించారు. ఈ ప్రాంత రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కృషిగా వ్యవసాయ పథకాలను అమలు చేయాలని కోరారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దర్శి

దర్శి లంకోజనపల్లి రోడ్డులోని చిన్నకాలువ పక్కన సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్‌ గొట్టిపాటి లక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. నగర పంచాయతీ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు కలిపి రూ.30 లక్షలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నట్లు నగర పంచాయతీ కార్యదర్శి మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్‌ నారపుశెట్టి పిచ్చయ్య, వార్డు కౌన్సిలర్‌ సరస్వతి, వై.విసుబ్బయ్య, డి.రహీం, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, కాంట్రాక్టర్‌ యర్రగొండ వెంకట్రావు, తిరుపతిరావు, పుల్లలచెరువు చిన్న నాగమణి, దత్తు వెలిగొండారెడ్డి, సుభాని పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన కుందురు

ప్రజాశక్తి - గిద్దలూరు

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌ మాట్లాడుతూ ఓటమితో ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, ప్రజా సమస్యలపై పోరాడాలని వారికి సూచించారు. తాను కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. మీరు కూడా నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -కనిగిరి

కృషి పట్టుదలతో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని తద్వారా ఉన్నత స్థానాలను అలంకరించవచ్చని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్‌ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని ఎంఎస్‌ఆర్‌ బాలికల కళాశాల విద్యార్థినులు షేక్‌ సమీరా, అంపాబత్తుని తేజస్విని, షేక్‌ అర్షియా, మీసాల సౌమ్య, బత్తుల లక్ష్మీ ప్రసన్న, సొరసాని మాధవి, వేసేపోగు అనూష ఇంటర్మీడియట్‌ ఫలితాలలో ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. వారికి స్థానిక అమరావతి గ్రౌండ్లో బుధవారం అభినందన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు రాఘవరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి అభినందించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ వెంకట్‌ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌ పరిశీలన

ప్రజాశక్తి -కనిగిరి

నిర్ణీత సమయంలో పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కనిగిరి మున్సిపల్‌ చైర్మన్‌ అబ్దుల్‌ గఫార్‌ తెలిపారు. కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్‌ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు బుధవారం వేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్‌ చైర్మన్‌ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడంతోపాటు తల్లిపాలు పట్టించాలని సూచించారు.తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలు ఆరోగ్య వంతులు అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్‌ సెక్రటరీ కె.లక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తల శాశిదా బేగం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ హరిబాబు

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - చీరాల

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో పట్టణ ఎస్ఐ పి హరిబాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని చెప్పారు. హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. నూతన చట్టాలకు అనుగుణంగా హెల్మెట్ లేని వాహన దారులకు భారీగా జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే జరిమానాలు భారీగా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్, పిఎల్‌విఎస్‌డి మతీన్, ట్రాఫిక్ ఎఎస్ఐ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - పంగులూరు

కొంత కాలంగా పెండింగ్ ఉన్న తమ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మండలంలోని కొండమూరు, తూర్పు తక్కెలపాడు పంచాయతీల్లోని స్వచ్ఛ భారత్ కార్మికులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సూపరింటిండెట్ తానికొండ రమేష్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. తాము చాలా కాలంగా స్వచ్ఛ భారత్ కార్మికులుగా పనిచేస్తున్నామని తెలిపారు. అయితే తమ జీతాలు ఏ నెలకు ఆ నెల ఇవ్వటం లేదని అన్నారు. పంచాయతీల్లో నెలలుగా తమకు రావలసిన జీతాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్మికులుగానే జీవిస్తున్న తాము బతికే పరిస్థితి లేదన్నారు. అధికారులు స్పందించి తమకు రావలసిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు, సంపంగిల వెంకటరావు పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న బత్తుల పద్మావతి

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - పర్చూరు

బాలురు, బాలికల వసతి గృహాల్లో వసతులు బాగుండాలని బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే హెచ్‌ఎంలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాగులపాలెంలోని నాగుబడి రంగయ్య బధిరుల పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో బోధనా పద్ధతులపై చర్చించారు. అనంతరం బధిర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ సుభద్ర, ఎంఈఓ వెంకట రామయ్య, నాగులపాలెం అంబేద్కర్ పాఠశాల ప్రిన్సిపాల్ పి విశ్వరాణి, బధిరుల

చోరీకి గురైన వాటి స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు

రైతు సంఘం పోరాట ఫలితం

ప్రజాశక్తి - పంగులూరు

రైతు సంఘం చేసిన పోరాటం ఫలించింది. సంఘం ఆధ్వర్యంలో సోమవారం చేసిన ధర్నాకు అధికారులు స్పందించారు. దొంగలు తీసుకెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్త వాటిని బిగించారు. మండలంలో గత మూడేళ్లుగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దొంగల పాలౌతున్నాయి. ఈ మూడేళ్లలో 25 ట్రాన్స్‌ఫార్మర్లు దొంగల బారిన పడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్లు పగలగొట్టి అందులోని రాగి వైరును తీసుకెళ్లటం దొంగల పనైంది. ఈ ఏడాది కూడా ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలు పగలగొట్టారు. ఈ విషయంపై రైతు సంఘం నాయకులు రైతులకు కలుపుకొని పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించారు. అనేక సార్లు విద్యుత్ అధికారులు, పోలీస్ స్టేషన్ చుట్టూ


దొంగలు తీసుకెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

తిరిగారు. అయితే ఫలితం రాలేదు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై, పొలాలకు నీటి తడి పెట్టుకునేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు లేక రైతు ఇబ్బంది పడుతున్నారు. సీజన్ దాటిపోతే పంటలు వేసుకోలేమని ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దారు కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన పోలీసులు ఎఫ్ఐఆర్లను విద్యుత్ శాఖ అధికారులకు అందించారు. విద్యుత్ సిబ్బంది ట్రాన్స ఫార్మర్లు తీసుకొచ్చి చకచకా పొలాల్లో బిగించారు. పంగులూరులో 3, రేణింగవరం ఒకటి, కొండమూరులో ఒకటి ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. దీంతో తమ సమస్య పరిష్కారమైందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను గుర్తించి, సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు బిగించిన విద్యుత్ అధికారులకు, అందుకు సహకరించిన పోలీసు అధికారులకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలుపనేని రామారావు, రైతులు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నందు ఈఈ కె జాన్ థామస్ దాడుల వివరాలను వెల్లడించారు. వేటపాలెం రూరల్ సెక్షన్ నందు విజిలెన్స్ ఎఈ కట్ట వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఎఈ కె జాన్ థామస్, విజిలెన్స్ సిఐ బిటి నాయక్ ఆధ్వర్యంలో దాడులు చేసినట్లు చెప్పారు. దాడుల్లో చీరాల డివిజన్ విద్యుత్ సిబ్బంది 33 బృందాలుగా ఏర్పడి 2500 సర్వీసులు తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో అధిక లోడు వినియోగించే వారిపై 127కేసులు, మాల్ ప్రాక్టీస్ 4 కేసులు, విద్యుత్ చౌర్యం ఒక


వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ డిఇ కె జాన్‌థామస్

కేసు కలిపి 132కేసులకు నమోదు చేసి రూ.6.35లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని అన్నారు. విద్యుత్ చౌర్యం చేస్తున్న వారిపై జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్బిఐ మార్గదర్శకాలు అనుసరించి ఫోన్ పే, జీపే, పేటీఎం, యూపీఐ యాప్స్ నందు బిల్లులు చెల్లించేందుకు ఎపిసిపిడిసీఎల్ వినియోగదారు యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసికొని డిస్కామ్ వెబ్సైటు నుంచి బిల్లులు చెల్లించ వచ్చని తెలిపారు. ఎపిసిపిడిసిఎల్ యాప్, డిస్కామ్ వెబ్సైటులో బిల్లులు చెల్లించు నప్పుడు ఫోన్ పే, జీపే, పేటీఎం, యుపిఐ యాప్స్ వాడవచ్చని తెలిపారు. డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాల్లెట్స్, కాష్ కార్డ్స్ ద్వారా చెల్లించ వచ్చిని చెప్పారు. కార్యక్రమంలో డిఈఈ జె శ్రీనివాసులు, చీరాల డిఈఈ టీ శ్రీనివాసరావు, పర్చూరు డిఈఈ ఎన్ రమేష్, వేటపాలెం రూరల్ ఎఈఈ వి భాస్కరరావు, చీరాల డివిజన్ ఎఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ కె శరత్ చౌదరి నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, కోశాధికారి మలాది శ్రీనివాసరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన సభ్యుల చేత సహాయ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ ప్రమాణ స్వీకారం చేయించారు. సభకు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. చిన్ని మురళీ కృష్ణ రోటరీ భవనంనకు 8సెంట్లు స్థలం స్వాధీనం అగ్రిమెంట్‌ను నూతన ప్రెసిడెంట్ చప్పిడి వీరయ్యకు గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ సంస్థలో చేరిన సభ్యులు చురుకుగా పని చేస్తూ తక్కువ వ్యవధిలోనే నాయ


మురళీకృష్ణ దంపతులను సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

కత్వ స్థాయికి చేరేటట్లు ఎదగాలని కోరారు. మహిళలను రోటరీ కార్యక్రమాల్లో భాగస్వాములుగా ప్రోత్సహించాలని కోరారు. రోటరీ భవనంకు 8సెంట్లు స్థలం ఇచ్చిన చిన్ని మురళీకృష్ణను అభినందించారు. గవర్నర్ చేతుల మీదుగా పేద మహిళకు పరిమళ ఫౌండేషన్ ఛైర్మెన్, రొటేరియన్ బివి కృష్ణారెడ్డి సమాకూర్చిన కుట్టు మిషన్ అందించారు. పూర్వ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ గ్రాంట్స్‌తో ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో రోటరీ సేవలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అతిధులను, చిన్ని మురళీ కృష్ణ, చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ కృష్ణ దంపతులను షాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ ఫణింద్రబాబు, వీరవల్లి సుబ్బారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, మన్నం త్రిమూర్తులు, సంకా బాబు, పి ఉదయభాస్కర్, అళహరి హరిబాబు, పసుపులేటి ఆంజనేయులు, కాకర్ల వెంకటేశ్వర్లు, పూర్ణ చంద్రరావు, యువి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో భానురేఖకు కాంస్యం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ బి టెక్ విద్యార్థి జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకంను సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. కళాశాల్లో బి టెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పందరబోయిన భానురేఖ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకంను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. ఇటీవల సేలంలోని మహాత్మా గాంధి స్టేడియంలో జరిగిన 3వ జాతీయ స్థాయి ఒపెన్ కైరుగి అండ్ పుమ్సి తైక్వాండో చాంఫియన్షిప్ పోటీల్లో సీనియర్ ఫిమేల్ కేటగిరిలో కాంస్య పతకంను సాధించినట్లు తెలిపారు. గతంలో కాకినాడ జెఎన్‌టియు తరపున అమృత్సర్‌లోని గురునానక్ దేవ్ యునివర్సిటిలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ తెక్వాండో పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. కాంస్య పతకం సాధించిన సంధర్భంగా సిఎస్ఇ (సైబర్ సెక్యూరిటి) విభాగాధిపతి ఎం రమేష్, సి సుబ్బారావు, పిడి అన్నం శ్రీనివాసరావు అభినందించారు.


విద్యార్థినిని అభినందిస్తున్న వనమ రామకృష్ణారావు

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - పంగులూరు

గత మూడు నెలలుగా ఆగిపోయిన ఉపాధి బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధి పనులు వెంటనే చేయించాలని కోరుతూ మండల కేంద్రమైన పంగులూరు దళిత కాలనీ ఉపాధి కూలీలు బుధవారం నిరసన తెలిపారు. కాలనీలోనే కూలీలంతా ఒకచోట చేరి నిరసన చేపట్టారు. ప్రస్తుతం పనులు లేక, కూలీలంతా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఏ పని లేక ఇళ్ల దగ్గరే ఉంటున్నామని తెలిపారు. పనులు లేనందున డబ్బులు లేక, అనేక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు తెలిపారు. ఉపాధి పని ప్రారంభించి ఒక నెలలోపే మళ్ళీ నిలిపివేశారని అన్నారు. అప్పటి నుండి పనులు లేవని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఉపాధి పని తక్షణమే చూపించాలని కోరారు. కూలీలను ఆదుకోవాలని కోరారు. గతంలో పనిచేసిన పనికి డబ్బులు కూడా రాలేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారినందున తక్షణమే రావలసిన బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంధిపాగు ఏసోబు, పాలపర్తి నిర్మల, పున్నమ్మ, పి నాగవర్ధన, ఎండ్లూరి నాగమణి, పాలపర్తి చిన్నబ్బాయి, పాలపర్తి కృపయ్య, మేరీ, మెర్సీ, శాంతి, ఎస్తేరమ్మ, పాలపర్తి లోకయ్య, రోజా, మాధవి, సుజాత, ఎండ్లూరి వెంకయ్య పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న ఉపాధి కూలీలు

దళితుల భూముల్లో ఆగని ఇసుక అక్రమ తవ్వకాలు

అర్ధరాత్రి తవ్వకాలపై పోలీసుల పర్యవేక్షణ శూన్యం

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోనీ ఇసుక అక్రమార్కులు విజృంభిస్తున్నారు. దళితుల భూముల్లో సైతం ప్రోక్ లైనర్లు, జెసిబిలతో అర్ధరాత్రి ఇసుక కొల్లగొట్టే పనిలో ఉన్నారు. మండలంలోని కడవకుదురు రైల్వే ఓవర్ బ్రిడ్జికి తూర్పువైపున దళితుల పొలాల్లో గత ప్రభుత్వ హయాంలో వేలాది వాహనాలతో దళితులను భయభ్రాంతులకు గురి చేసి అక్రమార్కులు ఇసుక తవ్వేశారు. అప్పట్లో అనేక ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ప్రభుత్వం మారిన తర్వాత తమ భూములకు రక్షణ ఏర్పడుతుందని భావించిన దళితులకు నిరాశ ఎదురైంది. మళ్లీ ఇసుక అక్రమార్కులు అధికార పార్టీ పేరు చెప్పి తవ్వడం శనివారం నుంచి ప్రారంభించారు. కడవకుదురు గ్రామంలోని సర్వే నంబర్ 827, 828, 829లో కొన్నేళ్ళ క్రితం ఎస్టీలకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసింది. ఈ భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలపై 'బరితెగించిన ఇసుక అక్రమార్కులు' అనే



అర్ధరాత్రి కొనసాగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు

శీర్షికతో ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. అనంతరం రెండు రోజులుగా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఇసుక అక్రమార్కులను భూముల్లోకి రానీయకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. అయినప్పటికీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఇసుక అక్రమ త్రవ్వకాలు యదేచ్ఛగా చేస్తున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు ఏమైందో ఎవరికీ అర్థం కావట్లేదు. ఈ అక్రమ తవ్వకాల విషయం స్థానికంగా ఉన్న పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ తమకు ఏమీ తెలియనట్లే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎస్పీ ఆదేశాలు కూడా బేఖాతారు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో స్థానికంగా ఉన్న ఒక అధికార పార్టీ నాయకుడు తెల్లని కారు కూడా ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా కనిపిస్తున్న పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నట్లు చర్చిస్తున్నారు. అక్రమార్కులను ముందుగానే హెచ్చరించి వారినందర్నీ పంపించి తాము ఆ ప్రాంతానికి రక్షణ చర్యలు ఏర్పాటు చేశామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటి ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక తవ్వకాలపై విచారణ చేయాలని ప్రజలు, దళితులు కోరుతున్నారు. ఎవరు అధికారంలో ఉన్న తాము అందరికీ సమన్యాయం చేస్తామన్నట్లుగా అధికారుల పరిస్థితి కనిపిస్తుంది. కలెక్టర్, ఎస్పీ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు చర్చిస్తున్నారు.

జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా బాపట్లను అభివద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిజాంపట్నంలోని ఆక్వా పార్క్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగించి అభివద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా రంగం మరింత అభివద్ధికి కషి చేస్తామన్నారు. పశ్చిమ కష్ణ డెల్టా నుంచి నీరు విడుదల గాకముందే తూటి కాడ, పూడికతీత, కాల్వల గట్లు బలోపేతం, మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కాల్వలపై సరిగా గేట్లు లేవని, లస్కర్లు లేని విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వైద్య శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల కోసం అందరికీ అందుబాటులో ఉంటాం, ఏ సమస్యలున్నా తమ దష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని సమస్యలన్నిటిని ఆరోగ్యకరమైన వాతావరణంలో పరిష్కరించుకుందామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానాల అమలుకు సిద్ధమవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణప్రసాద్ చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. లోటు పూడ్చుకునేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

కలెక్టర్ వెంకట మురళి

వ్యవసాయం, ఆక్వా రంగాలపై ఆధారపడిన బాపట్ల జిల్లాను అగ్రగామిగా తీసుకు వెళ్లడానికి అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15.86 లక్షల జనాభా కలిగిన బాపట్లకు పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివద్ధికి తోడ్పాటునందించాలన్నారు. ఎన్నికల కొరకు వచ్చాం, తిరిగి వెళ్ళిపోతామనే ఉద్దేశంతో పనిచేయకపోతే కుదరదని అధికారులను హెచ్చరించారు. మంచినీటి ట్యాంకులలో నీటిమట్టం తగ్గిందని, పశ్చిమ కష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైతే అన్నిటిలో నింపుతామన్నారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

గంజాయి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యసాధనకు కషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సమస్య పూర్తిగా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఉక్కు పాదం మోపామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల, చీరాలపై ప్రత్యేక దష్టి సారించామన్నారు.

– బాపట్ల జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. ప్రభుత్వానికి అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలన్నారు.

– అధికారులంతా బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. జిల్లా అభివద్ధిలో అధికారులంతా భాగస్వామ్యం కావాలని, స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. వర్షాకాలంలో మిర్చి పంటను కాపాడుకోడానికి రైతులకు టార్పాలిన్ పట్టలు ఇప్పించాలన్నారు.

– బాపట్లను అత్యుత్తమ జిల్లాగా అభివద్ధి చేయడానికి అధికారులంతా సహకరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్లలో గంజాయి వినియోగం నియంత్రించాలన్నారు.

కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వర రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా నిర్మల్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల



కమిషనర్ నిర్మల్ కుమార్

మున్సిపల్ కమిషనరుగా నిర్మల్ కుమార్‌ను నియమిస్తూ మున్సిపల్ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గురువారం బాధ్యతలు తీసుకోనున్నారు. మంగళగిరి మున్సిపల్ కమిషనరుగా పనిచేస్తున్న ఆయన బదిలీపై బాపట్లకు రానున్నారు. ఇప్పటి వరకు ఉన్న శ్రీకాంత్ సెలవుపై వెళ్ళారు.

సచివాలయంలో అధినేతల చిత్రపటాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం సచివాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎంఎల్ఎ నక్క ఆనందబాబు చిత్రపటాలను బుధవారం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి గోలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చిత్రపటాలను టిడిపి, జనసేన నాయకులు ఏర్పాటు చేశారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఊసా ప్రసాద్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఊసా ప్రసాద్, కార్యదర్శిగా పేరం శంకర్ బాబు ఏకగ్రీవంగా గుల్లపల్లిలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు తలాడి శేషయ్య, వేదాంతం సూరిబాబు, ఎనుమల వెంకటేశ్వర రావు, నాగుల పున్నారావు, బడుగు నాగరాజు, ఓ చంద్రశేఖరరెడ్డి, తురిమెళ్ళ దివాకర్, వి రామకృష్ణ, వంగర నాగరాజు, కూరేటి శ్రీనివాసరావు, నూకల సాయికృష్ణ, కాటూరి శ్రీహరి పాల్గొన్నారు.



దాడికి గురైన వృద్ధ దంపతులు

వృద్ధ దంపతులపై దాడి

ప్రజాశక్తి - చీమకుర్తి

స్థానిక గాంధీనగర్లో నివాసం ఉంటున్న పులివర్తి హనుమంతరావు, రమణమ్మ దంపతులపై వారి మేనల్లుళ్లు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. మంగళవారం ఉదయం హనుమంతరావు, రమణమ్మ వారి మనవడు, మనమరాలును చూసి రావడానికి స్థానిక ప్రైవేటు పాఠశాల వద్దకు వెళ్లారు. ఆ పిల్లలను చూడకూడదని వారి మేనల్లుడు వారిపై రాడ్లతో దాడి చేసి కాళ్లు విరిగిపోయేలా కొట్టారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గాయపడ్డ వారు ఒంగోలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నూతన చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించినట్లు సీడీపీఒ సుభద్ర తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. బాలల సంరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ రోజ్ లీనా, ఎఎస్ఐ కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ పి మౌనిక మాట్లాడు తూ దేశంలో నూతన చట్టాలు అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఎలపై అందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహం, పోక్సో చట్టాల గురించి కార్యకర్తలకు వివరించారు.

సొసైటీలతో ఎరువుల పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎడిఎ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి లోని 27 పిఎసిఎస్ సొసైటీల సిఇఒలతో ఎడిఎ మోహన రావు బుధవారం సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సాగుచేసే రైతులకు సొసైటీల ద్వారా ఎరువులు ఇవ్వాలని తెలిపారు. దానికి సంబంధించి అన్ని సొసైటీలు ఎరువుల లైసెన్సులు తీసుకోవాలని చెప్పారు. ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఎరువులు ఈ ఏడాది నుండి సొసైటీల ద్వారా రైతులకు ఇవ్వాలని తెలిపారు. సబ్ డివిజన్లో ఉన్న 27సొసైటీల్లో 9సొసైటీలు మాత్రమే లైసెన్సులు తీసుకుని ఎరువులు సరఫరా చేస్తున్నారని తెలిపారు. మిగతా 18 సొసైటీలు ఎరువుల లైసెన్స్ తీసుకుని ఎరువులు ఇవ్వాలని తెలిపారు. లైసెన్స్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ అన్ని ఇస్తే వెంటనే ఎరువుల లైసెన్స్ మంజూరు చేస్తామని తెలిపారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ప్రభుత్వం ద్వారా అందించబడే విద్యా కిట్లను ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి చేతుల మీదగా బుధవారం పంపిణీ చేశారు. ఈ విద్య కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అవసరమైన అన్న సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పాఠశాల హెచ్ఎం మాచర్ల మోహన్ రవు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ పులి లాజర్, నీలం దేవరాజ్, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు దీపాల శివప్రసాద్, మాజీ చైర్మన్ అనగానీ ఏడుకొండలు పాల్గొన్నారు.



కృష్ణనీటి విడుదలలో పాల్గొన్న మైనేని మురళీకృష్ణ

మంత్రి నిమ్మలతో మైనేని

ప్రజాశక్తి - కొల్లూరు

విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువ ఎడమ, కుడి కాలువలకు పూజలు చేసి కృష్ణ నది నీటిని విడుదల చేసే కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కొలుసు పార్ధసారథి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలతో కలిసి టిడిపి మండల అధ్యక్షులు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ కృష్ణ డెల్టాకు గోదావరి జలాలను తీసుకురావడం ద్వారా సాగు తాగునీటి సమస్య అధిగమించేందుకు సిఎం చంద్రబాబు దూర దృష్టితో ఆలోచించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మించారని అన్నారు. దీనివల్ల మంచి ఫలితం వచ్చినట్లు తెలిపారు.



పచ్చిరొట్ట పైరును పరిశీలిస్తున్న ఎఒ టి బాలాజీ గంగాధర్

పచ్చిరొట్ట పైర్ల పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పచ్చిరొట్ట పైర్ల ద్వారా భూసారం పెరిగి, పైరుకు కావలసిన పోషకాలు పుష్కలంగా అందుతాయని ఎఒ టి బాలాజీ గంగాధర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పచ్చిరొట్ట పైర్లను ఆయన బుధవారం పరిశీలించారు. పచ్చిరొట్ట పైర్లను సాగు చేసిన 20 నుండి 30 రోజుల్లోపు లేదా 50శాతం పూత దశలో చేలో కలియ దున్నాలని రైతులకు సూచించారు. తద్వారా భూసారం పెరిగి, మంచి పోషక విలువలు నేలకు అందుతాయని అన్నారు. భూమిలో పోషక లోపాలు తగ్గుతాయని తెలిపారు. కనుక పచ్చిరొట్ట పైరు ఉపయోగాలు తెలుసుకొని రైతులందరూ ఆచరించాలని సూచించారు. మండలంలో ఇప్పటివరకు 408 ఎకరాల్లో జీలుగ, 227 ఎకరాల్లో జనుము, 494 ఎకరాల్లో పిల్లిపెసర సాగు చేసినట్లు తెలిపారు.

11న దేవాలయ భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని తిమ్మరాజుపాలెం, అన్నం బొట్లవారిపాలెం, గర్నెపూడి గ్రామాల్లోని దేవాలయ భూములకు ఈ నెల 11న బహిరంగ కౌలు వేలం నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారి టి శిరీష తెలిపారు. తిమ్మరాజుపాలెంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ భూముల కౌలు వేలం నిర్వహిస్తామని అన్నారు. తదుపరి అన్నం బొట్లవారిపాలెం, గర్నెపూడి గ్రామాల్లోని భూములు కూడా ఆ గ్రామాల్లో వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగి వేలంలో పాల్గొనదల్చుకున్న రైతులు ముందుగా రూ.5వేల ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

బాలిక అదృశ్యం..కేసు నమోదు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు ప్రాంతానికి చెందిన 15ఏళ్ల బాలిక ప్రైవేటు తరగతులకు అని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంపై ఆమె బంధువులు స్థానిక స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

'శ్రీరామ్'లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ ఎముకలు, కీళు,, నరాలు, కీళ్ళ మార్పిడి స్పెషలిస్ట్ డాక్టర్ చాపల వంశీకష్ణ సహకారంతో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. అనంతరం ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆధునికీకరించిన కేజువాలిటీ ఎమర్జెన్సీ వార్డు, ల్యాబొరేటరీ, ఫిజియోథెరపీ, కాన్ఫరెన్స్ హాల్ ను డాక్టర్ వంశీకృష్ణ మిత్ర బందం - దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ భాషా, ఒంగోలు రెడ్ క్రాస్ చైర్మన్ మాంటిస్సోరి ప్రకాష్‌బాబు, చాపల శ్రీనివాసులు, వర్మ గ్రాండ్ రెస్టారెంట్ వల్లభుని రంగారావు, చైతన్య స్వర భారతి అధ్యక్షుడు నూకతోటి శరత్, ఒంగోలు నగరాభివద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ల సుబ్బారావు, ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇస్మాయిల్, మెడికల్ రిప్రజెంటేటివ్ అసోషియేషన్ సభ్యులు సురేంద్ర, కష్ణ మోహన్, తదితరులు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో మొదటగా డాక్టర్ చాపల వంశీకష్ణ, చాపల శ్రీనివాసులు రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ సానల ధీరజ్ బాబు, డాక్టర్ నందలూరు సరయు, డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు, డాక్టర్ సౌమిత్ర పల్లవ్, డాక్టర్ చంద్రమౌళి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న రక్తదాతలను డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ వంశీకృష్ణ దంపతులు జ్ఞాపికలతో సత్కరించి శ్రీరామ్ ఆరోగ్య రక్ష హెల్త్ కార్డ్‌లను బహూకరించారు. కార్యక్రమంలో రిఫ్రిజిరేటర్స్ అండ్ ఏసి టెక్నీషియన్స్ అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ జానీ, సభ్యులు కరీముల్లా, ఒంగోలు విజన్ లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, శివశంకర్, రెడ్ క్రాస్ సభ్యులు, వివిధ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మోడీ నిరంకుశ విధానాలు ప్రతిఘటిద్దాం

- పోరాటాలకు కార్మిక లోకం సిద్ధం కావాలి
- ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రధాని మోడీ దేశంలో అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. జాతీయ కోర్కెల దినం సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వర మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి సంకీర్ణ ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికు చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చే చట్టాలను చేస్తున్నారు. లేబర్ కోడ్‌లు అమలు చేయటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. బిజెపి పదేళ్ళ కాలంలో ప్రభుత్వ సంస్థలు, ఆస్తుల్ని అదానీ అంబానీకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. కార్మికులకు నేటికీ కనీస వేతనం 26,000 అమలు చేయలేదని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు సమస్యల పరిష్కరించడంలోనూ నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పోరాటాలకు కార్మిక లోకం సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండా రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆశ, అంగన్‌వాడీ, స్కీమ్ వర్కర్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర ఉపాధ్యక్షులు జి రమేష్, దామా శ్రీనివాసులు, ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు దాసర రమేష్, తంబి శ్రీనివాసులు, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు కొర్నెపాటి శ్రీనివాసరావు, యు రత్నకుమారి, టి. విజయ, బి దివ్య, కె వంశీ, ఆర్ శ్రీనివాసరావు, ఎం బాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎస్ డి హుస్సేన్, పి సుబ్బారావు, భావన్నారాయణ, అంగన్‌వాడి యూనియన్ నాయకులు ప్రశాంత్ కుమారి, కెవి సుబ్బమ్మ, పాల్గొన్నారు.



సంతనూతలపాడులో అర్జీ ఇస్తున్న సిఐటియు నేతలు

లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలి

చీరాల: దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయివేటు విధానాన్ని మానుకుని, తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మిక, కర్షక మైత్రితో బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్, ఐఎల్టిడి ఫెడరేషన్ నాయకులు జి సుధీర్, బి పోతురాజు, సిఐటియు నాయకులు మోజేష్, సుజీవన, జి సురేష్, సుకన్య, రాజు, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉప సంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన అర్జీని తహాశీల్దార్ ఎస్కే మీరావలికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తుళ్లూరు సుబ్బారావు, బిరుదుల దానియేలు, ఆటో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కె ప్రసాద్, కోశాధికారి యు.రాఘవ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భవాని, రాధిక, రంగమ్మ, నాగేంద్రం, గోవిందమ్మ పాల్గొన్నారు.

డయేరియాపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక హైస్కూలులో బుధవారం డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జలజీవన్ మిషన్ డిపిఎంయు ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డయేరియా సోకకుండా విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జలజీవన్ మిషన్ డిపిఎంయు ప్రతినిధి పీఎం సుధీర్ వివరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డయేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమాల్లో హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్ఎం ఉమా మహేశ్వరి, మెడికల్ ఆఫీసర్ పమిడి హరిణి, సిహెచ్ఓ ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టండి: ఎంఇఒ

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజు వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించాలని ఎంఇఒ-2 కె.శివాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సమావేశంలో మాట్లాడారు. ఎంఇఒ శివాజీ మాట్లాడుతూ పాఠశాలల్లో భౌతికంగా ఉన్న విద్యార్థుల వివరాలు యూడైస్ పోర్టర్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. పాఠశాలలో గతంలో చదివి, ప్రస్తుతం చదవని విద్యార్థులందరినీ యూడైస్ పోర్టర్ నుంచి డ్రాప్‌లో పెట్టాలన్నారు. పాఠశాలల్లో అనుమతి లేకుండా ఎలాంటి పుస్తకాలు అమ్మరాదని పేర్కొన్నారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రమైన మంచినీరు ఉండేలా చూడాలన్నారు. పై అంశాలు ధృవీకరిస్తూ ధ్రువీకరణ పత్రాలు గురువారం ఉదయం లోపు ఎంఆర్‌సిలో అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్పొరేటర్లు ఎక్కడ.?

- పార్టీ కార్యక్రమాలకు సైతం అందుబాటులోకి రాని వైనం
- వైఎస్ఆర్ జయంతితో బయటపడ్డ అభద్రతా భావం
- తేలని మేయర్, డిప్యూటీ మేయర్ల వ్యవహారం
- 18న కార్పొరేషన్ సమావేశం వైపు అందరి చూపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ కార్పొరేటర్లు ఏం ఆలోచిస్తున్నారు. వారి మదిలో ఏముంది. వారు ఆ పార్టీలో కొనసాగుతారా..? లేక టీడీపి తీర్థం పుచ్చుకుంటారా.? పార్టీలో ఉంటే ఉండేది ఎవరు...? పార్టీని వీడి పోయేది ఎవరు.? పార్టీని వీడి వీరు తెలుగుదేశం పార్టీలో చేరితో అక్కడ వీరిని ఆదరిస్తారా...? ఇలా అనేక చర్చలు, సందేహాలు, గత కొద్ది రోజులుగా ఒంగోలు కేంద్రంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎక్కువ మంది వైసిపి కార్పొరేటర్లు అజ్ఞాతంలో ఉన్నారు. అందుకు గల కారణాలు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ఇక్కడ ఒంగోలులో కూడా పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలవడమే కారణం. నిన్న మొన్నటి వరకు డివిజన్‌లలో అన్నీ తామై చక్రం తిప్పిన వైసిపి కార్పొరేటర్లకు ఇప్పుడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. వాళ్ల పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వీరు చేసిన తప్పుడు వ్యవహారాలు కొన్ని కొరకరాని కొయ్యగా మారుతున్నాయి. పార్టీ అధికారం కోల్పోవడం, వారికి అండగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పరాజయం పాలవడంతో కార్పొరేటర్లు డైలమాలో పడ్డారు. వార్డుల్లో టిడిపి నేతల హవా మొదలవడంతో వైసిపి కార్పొరేటర్లు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో సోమవారం జరిగిన వైఎస్ఆర్ జయంతి కార్యక్రమంలో సైతం ఎవరూ పాల్గొనలేదు. ఆఖరికి మేయర్, డిప్యూటీ మేయర్లు కూడా ఆ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో వైసిపి పార్టీ నగర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలోనే ఆ కార్యక్రమాన్ని మొక్కుబడిగా చేయాల్సి వచ్చింది. ఈ పరిణామం వైసిపి వర్గాలలోనూ చర్చకు దారితీసింది. పదవిలో ఉండి, వారే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటే ఇక తమ పరిస్థితి ఏంటని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

నాలుగైదు వేల మందికి నాయకులైనా.?

ఒక కార్పొరేటర్ అంటే సుమారు మూడు వేల నుంచి ఐదు వేల మంది ప్రజలకు నాయకులు. తక్కువలో తక్కువ మూడు వేల మంది వరకు వీరి పరిధిలో ఉంటారు. ఐదు వేల మంది జనాభాకు పై బడిన వార్డులు కూడా ఉన్నాయి. ఆ డివిజన్‌లో వీరే నాయకులు. అక్కడ ప్రజా సమస్యలు పరిష్కరించాల్సింది వీరే. వీరికి కార్పొరేషన్ కౌన్సిల్ వేదికగా ఉంటుంది. మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేషన్ అధికార యంత్రాంగం నిర్వహణలో పాలన కొనసాగుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కార్పొరేటర్ పదవీ కాలం ఐదేళ్లు ఉంటుంది. ఈ ఐదేళ్లు



వీరు వారి డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రశ్నించడానికి వారధులే. అయితే ఇప్పుడు అధికార వైసిపి కార్పొరేటర్లలో మాత్రం అభద్రతా భావం కనిపిస్తోందనే చర్చ జరుగుతోంది.

మెజారిటీ మంది ఉన్నా అలజడి.?

ఒంగోలు కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెసుపార్టీ 50 డివిజన్‌లకు గాను 41 డిఆవిజన్‌లను గతంలో గెలుచుకుంది. తరువాత ఇద్దరు ఇండిపెండెంట్‌లను వారి పార్టీలో చేర్చుకుంది. దీంతో వారి బలం 43కు చేరింది. టిడిపికి 6 మంది, జనసేనకు ఒక కార్పొరేటర్ ఉన్నారు. కార్పొరేషన్ పగ్గాలు వైసిపి చేతికి వెళ్లాయి. నిన్నామొన్నటి వరకు అధికార పార్టీ కార్పొరేటర్లు అన్ని వ్యవహారాలలో చక్రం తిప్పారు. చివరికి ప్రజలు కొంతమందిని నేరుగా ఇబ్బందులకు గురిచేశారు. ఇళ్లు కట్టుకునేవారు, స్థలాలు కొనుక్కున్న వారిని సైతం కొంతమంది కార్పొరేటర్లు ఇబ్బందులు పెట్టారు. పైన, కింద అధికారం టిడిపి కూటమి ప్రభుత్వం చేతిలోకి వెళ్లింది. దీంతో అధికార వైసిపి కార్పొరేటర్లు మెజారిటీ మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. దీంతో కార్పొరేషన్‌లో వైసిపి కార్పొరేటర్లకు సంఖ్య రీత్యా మెజారిటీ ఉన్నా వారికి అలజడి తప్పడం లేదనే సంకేతాలు కనిపిస్తున్నాయి.ఇక మేయర్, డిప్యూటీ మేయర్ల వ్యవహారం కూడా ఎటూ తేలలేదు. వారు పార్టీ మారే విషయంలోనూ, ఉన్న పార్టీలో కొనసాగే విషయంలోనూ ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. మీడియాకు సైతం దూరంగా ఉంటున్నారు. కార్పొరేటర్లకు కూడా పెద్దగా అందుబాటులో లేరని సమాచారం.

ఇంకా రెండేళ్లు పదవిలో ఉండాల్సి ఉన్నా.!

డివిజన్‌లో గెలిచిన కార్పొరేటర్ పదవీ కాలం ఐదేళ్లు ఉంటుంది. ఒక్కో కార్పొరేటర్ పదవీ కాలం సుమారు మూడేళ్లు ముగిసింది. ఇంకా సుమారు రెండేళ్లు వీరు కార్పొరేటర్లుగా కొనసాగుతారు. అయితే గత సాధారణ ఎన్నికలకు ముందు వైసిపి కార్పొరేటర్లు సుమారు ఐదుగురు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇప్పుడు ఒంగోలు కార్పొరేషన్ సమావేశాల్లో టిడిపి బలం పెరగనుంది. వారికి మద్దతిచ్చేవారి సంఖ్య పెరుగుతోంది. ఇప్పుడు వైసికి మద్దతుగా ఉన్న కార్పొరేటర్లు మేయర్, ఇద్దరు డిప్యూటీ మేయర్లను మినహాయిస్తే 35 మంది ఉన్నారు. అయితే ఇప్పుడు వీరందరి అడుగులు ఎటువైపు అన్నది పెద్ద చర్చగా మారింది. ఇంకా రెండేళ్లు పదిలో ఉండాల్సి ఉన్నా కొంతమంది కార్పొరేటర్లు ఎందుకు నైరాశ్యం చెందుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

18న సమావేశంపైనే అందరి చూపు..

కార్పొరేషన్ సాధారణ సమావేశం ప్రతి మూడు మాసాలకు ఒకసారి జరగాల్సి ఉంది. ఎన్నికలు, కౌంటింగ్, ఎన్నికల కోడ్, పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు నేపథ్యంలో గత మూడు మాసాలుగా సమావేశం జరగలేదు. ఈ క్రమంలో మొదట ఈ నెల 16న కార్పొరేషన్ సాధారణ సమావేశం జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అజెండాను కూడా సిద్ధం చేసి కార్పొరేటర్లకు పంపారు. అయితే ఆ సమావేశం ఈ నెల 18వ తేదీకి మార్పు చేశారు. సమావేశంలో ఎక్స్అఫిషియో సభ్యుని హోదాలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే వారు ఎక్స్అఫిషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. వారు బహుశా ఈ సమావేశంలో కాకపోయినా మరో సమావేశంలో అయినా వారు ప్రమాణం చేయవచ్చు. అది వారి ఇష్టం. అయితే అధికారంగా ఎప్పుడైనా వారే కౌన్సిల్‌లో ఎక్స్అఫిషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.

గత నెలరోజులకు పైగా కొంతమంది వైసిపి కార్పొరేటర్లు ఇళ్లకే పరిమితం కావడం, డివిజన్ వ్యవహారాల్లోనూ వారి జోక్యం కనిపించకపోవడంతో ఈనెల 18న జరిగే కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు తమ మొఖాలు చూపించుకోక తప్పని పరిస్థితి అనివార్యం. కొంతమంది వైసిపి కార్పొరేటర్లు అధికార పార్టీకి టచ్‌లో ఉన్నారనే చర్చ జోరుగా జరుగుతోంది. అయితే వారు ఈనెల 18లోపు టిడిపి తీర్థం ప్చుకుంటారా...? లేక మరో ముహుర్తం పెట్టుకుంటారా..? లేదా వారు గెలిచిన పార్టీలోనే ఉండిపోతారా..? అన్నది కార్పొరేషన్ వర్గాల్లో చర్చగా మారింది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న జరిగే సాధారణ సమావేశం నాటికి కొంతమంది వైసిపి కార్పొరేటర్ల మదిలోనైనా ఎవరిమదిలో ఏముందనే విషయం కొంత క్లారిటీ వచ్చే అవకాశం ఉందని కార్పొరేషన్ వర్గాల టాక్.